# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



మంగళవారం 28 మే, 2024, పేజీలు 07

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్


## కౌంటింగ్ సిబ్బంది కేటాయింపు
## మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి
### - జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిది 27 మే సూర్య మేజర్ న్యూస్**

ఓట్ల లెక్కింపులో భాగంగా విధులు నిర్వహించే సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను పారదర్శంగా నిర్వహిస్తున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని తన చాంబర్లో ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలోని 001 సిర్పూర్, 005 ఆసిఫాబాద్ నియోజకవర్గాలకు జూన్ 4న నిర్వహించే ఓట్ల లెక్కింపు కొరకు సరిపడ సిబ్బంది కేటాయింపు మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించి, ఎన్ఐసి ర్యాండమైజేషన్ సాఫ్ట్వేర్ ద్వారా కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈనెల 28న జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో కేటాయించిన సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల సూపరిండెంట్ మధుకర్, ఎన్ఐసి ఇంఛార్జ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఈటీపిబిఎస్,ఈవిఏం,కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి-రిటర్నింగ్ అధికారి రాజర్షి షా

**అదిలాబాద్ మే 27 సూర్య మేజర్ న్యూస్**

సోమవారం జిల్లా కలెక్టర్/రిటర్నింగ్ అధికారి రాజర్షి షా తన ఛాంబర్లో ఈటీపిబిఎస్,ఈవిఏం,కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ సోమవారం ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా,ఈవిఏం కౌంటింగ్ సిబ్బంది మొత్తం 108 మంది అధికారులను నియమించారు. కౌంటింగ్ సూపర్ వైసర్. 36,కౌంటింగ్ అసిస్టెంట్స్. 36,కౌంటింగ్ మైక్రో అబ్జర్వర్స్ 36,అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ సిబ్బంది మొత్తం 68 మంది అధికారులను,



నియమించారు. సూపర్ వైనర్స్. 17,కౌంటింగ్ అసిస్టెంట్స్ 34,మైక్రో అబ్జర్వర్స్. 17 మంది ఉంటారన్నారు. అదిలాబాద్, బోథ్ అసెంబ్లీ పరిధిలో ఈవిఏం, కౌంటింగ్ కొరకు 14 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని,ఒక్కొక్క టేబుల్ కు (నలుగురు) సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లు ఉంటారని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కొరకు 7 సెగ్మెంట్స్ లకు సంబంధించి 14 టేబుల్స్ ఉంటాయని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ .ఓటు హక్కును వినియోగించుకున్న 2219 య్నొక్క ఆన్ లైన్ క్యూ ఆర్ కోడ్ స్కానర్ ద్వారా వారి యొక్క 13ఏ,13బి కవర్లను పరిశీలించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో అరవింద్,టెక్నికల్ మేనేజర్ విలాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తులను సకాలంలో అందించాలి
## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,మే 27,సూర్య మేజర్ న్యూస్**

వచ్చే విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యేలోగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని చున్నంబట్టివాడలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యేలోగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాలని అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాలకు ఆర్థికంగా చేయూత అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఏకరూప దుస్తులను స్వయం సహాయక సంఘాల మహిళలతోనే కుట్టించడానికి అవకాశం కల్పించడం జరిగిందని, ఈ అవకాశాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాలకు ఏకరూప దుస్తుల తయారీకి అవసరమైన బట్ట పంపించడం జరిగిందని, ప్రతి కేంద్రంలోను సుశిక్షితులైన మహిళల ద్వారా ప్రభుత్వ నిర్దేశించిన సమయానికి ముందుగానే నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసి పాఠశాలలకు చేరవేసే విధంగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పకడ్బందీగా చేపట్టాలి
### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్,మే 27, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓట్ల లెక్కింపు సందర్భంగా అధికారులకు, సిబ్బందికి నిర్వహించిన అవగాహన, శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపును పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి నిర్మల్ జిల్లా ఓట్ల లెక్కింపును ఆదిలాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ అధికారులు జూన్ 4వ తేదీన ఉదయం 5.30 నిమిషాలకు ఓట్ల లెక్కింపు కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు జరుగుతున్నప్పుడు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, సమయానికి కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియను ప్రారంభించాలని, అనంతరం ఈవీఎం లలో నమోదైన ఓట్లను లెక్కించాలని ఆదేశించారు. రౌండ్ల వారిగా లెక్కించిన ఓట్ల వివరాలను తెలిపేందుకు స్క్రీన్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సంబంధిత ఏఆర్వో లకు సమాచారం అందించాలని, రౌండ్ల వారిగా లెక్కింపు పూర్తికాగానే సంబంధిత ఫారాలు అన్ని జాగ్రత్తగా నింపాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ లు సిబ్బందికి ఓట్ల లెక్కింపు సరళిని, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తదితర అంశాల పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో నిర్మల్, అదిలాబాద్ అదనపు కలెక్టర్లు కిషోర్ కుమార్, శ్యామలా దేవి, నిర్మల్, బైంసా, ఉట్నూర్ ఆర్డీవోలు రత్న కళ్యాణి కోమల్ రెడ్డి, జీవాకర్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాల కట్టడికి ప్రభుత్వ శాఖల సమన్వయంతో

# టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం ప్రత్యేక నిఘా

**- నకిలీ,కల్తీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు,పీడీ యాక్ట్ అమలు - అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దులలో చెక్ పోస్ట్ ల ఏర్పాటు**

**- రామగుండం కమీషనర్ శ్రీనివాస్**

**మంచిర్యాల ప్రతినిధి,27మే,సూర్య మేజర్ న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అధికారులకు నకిలీ, కల్తీ విత్తనాల నిషేధిత హెచ్.టి కాటన్ విత్తనాలను తనిఖీలలో గుర్తించడం కోసం పాటించే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్ఓపి) పై రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ సోమవారం పోలీస్ అధికారులకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనలు,సలహాలు నిబంధనలకు అనుగుణంగా డీలర్లు విత్తనాలు విక్రయించాలని,విత్తన డీలర్లు లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసిన, దుకాణాలలో,ఏజెంట్లు, మధ్యవర్తుల ముసుగులో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించిన ,ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం విత్తనాలు అమ్మిన,నిల్వ చేసిన రవాణా చేసిన, నకిలీ దందా చేస్తున్నట్లు తెలిసిన తీవ్రమైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. విత్తనాల ఎరువుల దుకాణాలు, గోదాముల్లో తనిఖీలు నిర్వహించాలని అధికారులకు తెలిపారు. విత్తన దుకాణాలను, గోదాములను, తయారీ కేంద్రాలను తనిఖీ చేసే సమయంలో లైసెన్స్ ఉందా లేదా, ఉంటె ఫారం బి లేదా ఫారం –సి (రేనివాల్ ) చెక్ చేయాలని,సీడ్ సర్టిఫికేషన్ అథారిటీ ఇచ్చిన ఆతరైజేషన్ సర్టిఫికెట్ ఉన్నదా లేదా చెక్ చేయాలని, సీడ్స్ లైసెన్స్ , దాని వ్యాలిడిటీని చెక్ చేసి, ధరల పట్టికను, బిల్స్ ,స్టాక్ రిజిస్టర్ లో హోల్ సేల్ ,రిటైల్ సీడ్ స్టాక్, ఇన్ వాయిస్, డెలివరీ చలాన్స్, స్టాక్ వివరాలు ఉన్న బుక్ బ్యాలెన్స్ తో సరిపోతున్నాయా లేదా చెక్ చేయాలని,ప్యాకింగ్ సరిగా ఉందా లేదా టాగ్స్,లేబుల్స్ యూస్ చేస్తున్నారా లేదా,సీడ్స్ మ్యానుఫ్యాక్చరింగ్, ఎక్స్పైర్‌కు సంబంధించిన కంపెనీ వివరాలు, డేట్స్ చెక్ చేయాలని,అనుమానం ఉన్న వాటిని ఎం.ఓ.ఏ.తో విత్తనాలను ల్యాబ్ టెస్టింగ్‌కి పంపించాలని, కొనుగోలు చేసిన ఎరువులు విత్తనాలు పురుగు మందులకు సంబంధించి రైతులు డీలర్ల నుంచి రసీదులు ఇస్తున్నారా లేదా చెక్ చేయాలని, .పాకెట్స్ పై సర్టిఫైడ్ అథారిటీ లేబిల్ మార్క్ ఉందా లేదా చెక్ చూడాలని, ,రికార్డ్సలలో స్టాక్ డీటెయిల్స్ నమోదు చెక్ చేయాలని సూచించారు.నకిలీ విత్తనాల సమస్యలను నియంత్రించేందుకు ఇప్పటికే ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలోకి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు సమాచారం వ్యవస్థను పటిష్టం చేయాలనీ తెలిపారు. దీనికి తోడు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణా జరిగే ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని తెలిపారు. నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు.నకిలీ విత్తనాల విక్రయాలలో గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా వుంచి తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, సిసిఅర్బీ ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, కమీషనరేట్ పరిధిలోని సీఐ,ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.





## నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**జైనూర్ మే 27 సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో డీలర్లు ఎవరు నకిలీ పత్తి విత్తనాలు అమ్మకుడదని వ్యవసాయ శాఖ హెచ్చరించారు, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే కఠీన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.మండల కేంద్రంలోని పోస్ట్ వేదిక భవనములో సోమవారం వ్యవసాయ శాఖ , ఎస్ఐ కలిసి ఎరువులు, విత్తనడీలర్లతో అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండలంలో ఎవరైనా ప్రభుత్వ అనుమతిలేని నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అమ్మితే వారిపై కఠినచర్యలు తీసుకుంటా మని అన్నారు. అనంతరం ఎస్ఐ సందీప్ కూమార్ మాట్లాడుతూ... ఇదివరకు నకిలీ విత్తనాల విషయంలో కేసు నమోదు అయి ఉంటే వారు మళ్లీ పట్టుబడితే వారిపై పీడీయాక్టు నమోదు చేస్తామ న్నారు. రైతులు కూడా నకిలీ విత్తనాలపై అవగా హన కలిగి ఉండాలని అన్నారు. కావాల్సిన విత్త నాలు ఎంపిక కొరకు వ్యవసాయాధికారులను సంప్రదించాలని సూచించారు. మంచి దిగుబడి వచ్చే పంటలు వేసుకుని లబ్ధి పొందాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అమ్మినా, ప్రోత్సహించినా వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. లైసెన్సు లేకుండా విత్తనాలు, ఎరువులు అమ్మకూడదని డీలర్లు బ్యాచ్ నెంబర్‌తో కూడిన రశీదులు రైతులకు అందించా లని అన్నారు. నోటీసు బోర్డులపై ధరల వివరాలు పొందుపర్చాలని సూచించారు.కార్యక్రమంలో మండల డీలర్లు పాల్గొన్నారు.



## వడ దెబ్బ బారిన పడకుండా అవగాహన కార్యక్రమం

**ఇచ్చోడ,మే 27 ,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు... డిపిఆర్ఓ ఆధ్వర్యంలో ఎండలు మండిపోతున్న తరుణంలో ప్రజలు ,వడ దెబ్బ బారిన పడకుండా సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని వారసంతలో తెలంగాణ సంస్కృతిక సారథి కళాజాత బృందం ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,రోడ్డు భద్రత, సంపూర్ణ పారిశుధ్యం పై పాటల రూపంలో ప్రయాణికులకు, అవగాహన కల్పించారు.పాటల ద్వారా వడ దెబ్బ,పరిసరాల పరిశుభ్రత, రోడ్డు ప్రమాదాల నివారణకు,స్థానికులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు గుంజాల రమేష్, గట్టు వెంకట్రావు, గోవిందరావు, శంకర్ రాథోడ్, రాజలింగు, ఆశిష్, నగేష్ , రాజు ,శ్రావణ్, శిరీష, నరసమ్మ ,పాల్గొన్నారు.



### నూతన క్రిమినల్ చట్టాలపై

## జిల్లా పోలీస్ యంత్రాంగానికి శిక్షణ కార్యక్రమం

**- క్రమశిక్షణతో శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా ఎస్పీ సురేష్ కుమార్**

**ఆసిఫాబాద్ ప్రతినిది, 27 మే ,సూర్య మేజర్ న్యూస్**

నూతన క్రిమినల్ చట్టాలపై జిల్లా పోలీస్ యంత్రంగానికి శిక్షణ కార్యక్రమం క్రమశిక్షణతో శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ సోమవారం అన్నారు.దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగా కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు –భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత భారతీయ సాక్ష్యా అధినియం.2023. ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1,2024 నుండి అమలులోకి రానున్నాయని,అందువలన అసిఫాబాద్ జిల్లాలోని ఉన్న పోలీసు సిబ్బందికి అందరూ కొత్త చుట్టాలపై అవగాహన కలిగి ఉండాలని శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రారంభించి ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, ఈ మూడు చట్టాలు భారత శిక్షా స్మృతి (ఐపిసి), 1860 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్‌పిసి), 1973 ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, 1872లను రీప్లేస్ చేయనున్నాయి. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగింది.ఈ మూడు కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష వేయడంతో పాటు బాధితులకు న్యాయం అందించడం పైన ఎక్కువ దృష్టి పెడతాయి. సత్వర న్యాయం అందించడం, న్యాయవ్యవస్థ న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా 'అందరికీ న్యాయం అందించడం' పై దృష్టి సారించనున్నాయి. ఈ మూడు కొత్త చట్టాలకు డిసెంబర్ 21, 2023న పార్లమెంట్ ఆమోదం లభించింది.అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 25, 2023న సమ్మతిని ఇవ్వడం జరిగింది. బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం,నేరాల విచారణను సమర్ధవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దడం జరిగిందని ఎస్పీ అన్నారు. క్రిమినల్ చట్టాలు మారుతున్న కాలానికి,అవసరాలకు అనుగుణంగా నవీకరించబడ్డాయని అన్నారు. క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలను కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం చుట్టూ జరుగుతున్న నేరాల గురించి ఎస్పీ క్లుప్తంగా అందరికీ వివరించారు. తాజా సవరించిన చట్టాలను అమల్లోకి తీసుకురావడం ప్రభుత్వం చేసిన మంచి ప్రారంభమని ఎస్పీ అన్నారు. కొత్త చట్టాల వర్తింపు నేరాలు దానికి సంబంధించిన కేసులతో వ్యవహరిస్తున్నప్పుడు వాటిని ఎలా గ్రహించాలనే దానిపై పోలీసు శాఖకు చెందిన డిస్పీ నుండి కానిస్టేబుల్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇట్టి శిక్షణా కార్యక్రమాన్ని డిసి ఆర్బి సిఐ రమేష్,ఎస్ బి ఎస్సై రామకృష్ణ ఏ.ఎస్.ఐ జమీల్ పాష తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొంది ఇక్కడ శిక్షణ ఇవ్వనున్నారని,క్రమశిక్షణతో శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని చట్టాల పైన పూర్తి అవగాహన తెచ్చుకోవాలని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని నలుగురు సీఐలు, ఆరుగురు ఎస్సైలు, 10 మంది ఎ ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్, పదిమంది పోలీస్ కానిస్టేబుల్ కలిపి మొత్తం 40 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.విడుదలవారీగా జిల్లాలోని మొత్తం సిబ్బందికి శిక్షణ ఇ వ్వ న ు న్న ట ్లు తెలియజేశారు.





## రమాబాయి అంబేద్కర్ త్యాగం మరువలేనిది

**- మహామాయా ఉపాసిక సంఘం మండల అధ్యక్షురాలు సోమోరే మాయబాయి**



**ఇంద్రవెల్లి,27మే,సూర్య మేజర్ న్యూస్ :**
సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహనీయురాలు రమాబాయి అంబేద్కర్ అని మహామాయ ఉపాసిక సంఘం మండల అధ్యక్షురాలు సోమోరే మాయబాయి అన్నారు. సోమవారం ఇంద్రవెల్లి మండలంలోని మిలిందనగర్ కాలనిలో గల త్రిరత్న బుద్ధ విహార్ లో రమాబాయి అంబేద్కర్ 89వ వర్ధంతిని జరుపుకున్నారు. ముందుగా రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మహామాయ ఉపాసిక సంఘం మండల అధ్యక్షురాలు సోమోరే మాయబాయి మాట్లాడుతూ. దేశ ప్రజల కోసం అంబేద్కర్ చేస్తున్న పోరాటలకు రమాబాయి మద్దతుగా నిలిచారన్నారు.జీవితంలో ఎన్ని కష్టాలు ఒడిదోడుకులు వచ్చిన అన్ని భరిస్తూ కుటుంబాన్ని పోషించిందని, అంబేద్కర్ కు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందదించి, చివరి శ్వాస వరకు బడుగు బలహీన వర్గాల ప్రజల మేలుకొరిందన్నారు.ఆ మహనీయురాలు ఈ సమాజం కోసం చేసిన త్యాగం మరువలేనిదన్నారు. ప్రతి మహిళ రమాబాయి అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోని ఆమె చూపిన అడుగు జాడల్లో నడవాలని పిలుపు నీచ్చారు.ఈ కార్యక్రమం అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి కాంరాజ్, మహామాయా ఉపాసిక సంఘం సభ్యులు ప్రభావతి, మాయావతి, ఉషబాయి, లతబాయి, దళిత సంఘాల నాయకులు రాజవర్ధన్,గౌతం, లక్ష్మణ్, క్రుబా,దీపక్,దయానంద్,తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

**- ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా**



**ఆసిఫాబాద్ , 27 మే సూర్య మేజర్ న్యూస్**
ఆసిఫాబాద్ మండలం వట్టివాగు దిశ మోడల్ పాటశాలలో భారత్ దేకో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఖుష్బు గుప్తా మాట్లాడుతూ ప్రతి రోజూ పిల్లలకు అట పాటతో కూడుకున్న నాణ్యమైన శిక్షణ ఇవ్వాలనికోరారు.పిల్లలకూ మెనో ప్రకారం భోజనం అందచేయాలని ప్రతి రోజూ పిల్లలకు ఉదయం పాలు బిస్కెట్లు, పండ్లు అందచేయాలని,పిల్లలకూ రవాణా సౌకర్యం ఏర్పాటు చేసి కచ్చితంగా వారి వెంట వాలింటిర్ ఉండి పిల్లలకూ వారి వారి ఇంటికి తీసుకొని వెళ్ళాలని సూచించారు.ఈ శిక్షణ శిబిరంలో అన్ని సదుపాయాలు సమకూర్చాలని సంభదిత గిరిజన సంక్షేమ శాఖా అధికారులను అదేశించారు.ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఎసీఆర్పి.రాథోడ్.రవీందర్ భారత్ఎన్జీఓ.సంస్థ వాలింటిర్లు పాటశాల ప్రధానోపాధ్యాయులు సిఆర్టిలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## యువకులను చట్టాలపై అవగాహన ఉండాలి

**- అసిఫాబాద్ డీఎస్పీ సదయ్య**

**జైనూర్ మే 27 సూర్య మేజర్ న్యూస్**
కొమరం భీం ఆసిఫాబాద్ జైనూరు మండల కేంద్రంలో అదివారం అర్ధరాత్రి ఆపరేషన్ చెప్పుత్రా,(30) మంది యువకులను అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసులు ఎలాంటి అవసరం లేకపోయినా అర్ధరాత్రుళ్లు రోడ్లపై తిరుగుతూ కొందరు నానా హంగామా చేస్తుంటారు. మద్యం మత్తులో రెచ్చిపోతూ ఇతరులను ఇబ్బందులకు గురి చేస్తుంటారు, రాత్రుళ్లు బైక్లపై తిరుగుతూ వెకిలి చాష్టలకు పాల్పడుతుంటారు ఇలాంటి వారికి అడ్డుకట్ట వేయడానికి కే సురేష్ కుమార్ ఐపిఎస్ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆదేశానుసారం డీఎస్పీ అసిఫాబాద్ సదయ్య ఆధ్వర్యంలో నిన్న అర్ధరాత్రి ఆపరేషన్ చెబుత్రను జైనూర్ పట్టణంలో నిర్వహించడం




జరిగినది.ఇందులో భాగంగా అర్ధరాత్రి దాటిన తర్వాత రోడ్లపై బైక్ ల పై తిరుగుతూ అసాంఘిక చర్యలకు పాల్పడుతున్న యువతపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు, సుమారు 30మంది యువకులను అదుపులోకి తీసుకొని సీఐ అంజయ్య వారికి



కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సిఐ అంజయ్య మాట్లాడుతూ అర్ధరాత్రి దాటిన తర్వాత ఎవరూ కూడా అకారణంగా రోడ్లపైన తిరగవద్దని ప్రస్తుతము ఎలక్షన్ కోడ్ కూడా అమలులో ఉందని ఏదైనా మెడికల్ ఎమర్జెన్సీ లో తప్ప మిగతా సందర్భాలలో యువకులు రోడ్లు మీదకు వచ్చుకుంటూ రోమింగ్ చేయవద్దని అదేవిధంగా చాలామంది యువకులు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను స్పీడ్ గా డ్రైవ్ చేస్తున్నారు మరియు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు ఇలాంటి వారందరినీ అడ్డుకట్ట వేయడానికి ఆపరేషన్ చెపుత్రా అనే కార్యక్రమాన్ని జైనూర్ పట్టణంలో నిర్వహించడం జరిగినది.ఈ ఆపరేషన్లో సిఐ అంజయ్య జైనూరు ఎస్సై సందీప్ కుమార్ సిర్పూర్-యు ఎస్.ఐ.మాధవ్ పాల్గొన్నారు.

## పద్మ అవార్డులకు దరఖాస్తులకు అహ్వానం

**అదిలాబాద్ మే 27 సూర్య మేజర్ న్యూస్:**
వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి భారత ప్రభుత్వము పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులను ప్రధానం చేయనున్నందున సంబంధిత రంగాలలో సేవలు అంధించిన వారు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా జిల్లా యువజన క్రీడల శాఖ,అధికారి వెంకటేశ్వర్లు సోమవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.ఎంపిక కాబడిన అభ్యర్థులకు వచ్చే సంవ్సరం జనవరి నెలలో తేది: 26,న ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డులను అందచేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సంధర్భంగా ఆదిలాబాద్ జిల్లాకు చెందినవారు సంబంధిత కళలు, సామాజిక కార్యాక్రమాలు, పబ్లిక్ అఫైర్స్, సైన్స్, టెక్నాలజీ, ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ, లిటరేచర్, విద్య, క్రీడలు, సివిల్ సర్వీసులు తదితర అంశాలలో సాధించిన లక్ష్యలను చేసిన కృషిని 800 పదాలు మించకుండా తేదీ:-03-06-2024 నమోదు చేసుకోగలరన్నారు.https://padmaawards.gov.inపై,నమోదు చేసుకున్న వారు అట్టి సమాచారాన్ని జిల్లా యువజన, క్రీడల అధికారి,ఆదిలాబాద్ కార్యాలయములో సమర్పించాలన్నారు. తద్వార అటువంటి నామినేషనను డైరెక్టర్ ఆఫ్ యూత్ సర్వీసెస్ హైదరాబాద్కు తేది: 05-06-2024 లోపు తదుపరి పరిశీలనకు పంపబడుతుందని సూచించారు.సంబంధిత సమాచార నిమిత్తమై సమాచారం కోసం నెంబర్ : 9440843848ను సంప్రదించాలని కోరారు.

## వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం వల్లే మార్కెట్లో నకిలీ పత్తి విత్తనాలు

**- ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు**

**ఆదిలాబాదు,27మే,సూర్య మేజర్ న్యూస్**
ఇచ్చోడ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఫెర్టిలైజర్స్ షాపులలో, విత్తన దుకాణాలకు ఎలాంటి లైసెన్స్ లేకుండా కనీస అనుభవం లేకుండా అధికారులు పలు దుకాణాలకు అక్రమంగా అనుమతులు ఇస్తూ,దుకాణ యజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే నకిలీ పత్తి విత్తనాలు మార్కెట్లో యదేచ్ఛగా అమ్ముతున్నారు. ఈ వ్యవహారం అంతా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది. రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని గొప్పలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం




నకిలీ పత్తి విత్తనలను అరికట్టెందుకు రైతులకు జవాబు చెప్పాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేస్తున్నామని అన్నారు.ఇటీవల దొరికిన నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్న.సామ అశోక్ రెడ్డి రాజేందర్ లపై పీడియాక్టు కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలనీ కోరుతూ ఇకనుండి రైతులు నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై తిరుగుబాటు చేయాలని పిలుపునిస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ , ఎస్పీ ప్రతిరోజు దీనిపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి కలెక్టరు కార్యాలయం నందు ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేయాలని,ఈ ఘటనలను పునరావృతంగా కాకుండా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ తరఫున విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. లేనిపక్షంలో రైతులతో ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బరుకుంట సుభాష్ మాదిగ, మండల అధ్యక్షులు చిట్టి రవి మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రీకాంత్ మాదిగ, టౌన్ అధ్యక్షులు దుబాక చందు మాదిగ ,రాజేశ్వర్ ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ రాజ రాజేశ్వర రైస్ మిల్లు పై**

## తగిన చర్యలు తీసుకోవాలి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**
రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటకు తూకం వేసే సమయంలో మిల్లర్లు మోసం చేస్తున్నారు అని పాత ఎల్లాపూరు, గోసంపల్లె , గోడల పంపు రైతులు సోమవారం రోజున జిల్లా అదనపు కలక్టర్ కు రైతులు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే ఖానాపూర్ మండలంలోని గోడల పంపు,గోసం పల్లె,పాత ఎల్లాపూర్ గ్రామ రైతులు ఆరుగాలం పాటు పంటలు పండించి,లక్షల రూపాయలు పెట్టుబడులుగా అప్పులు చేసి, పండించిన పంటకు గాను పెరిగిన ధరలకు అనుగుణంగా గిట్టుబాటు ధర లేక ఇబ్బందుల్లో రైతులు ఉన్నప్పటికీ, రైస్ మిల్లర్లు మాత్రం రైతుల నుంచి వడ్లను ఒక బ్యాగ్ కు 42 కిలోలు తూకం వేసి,ఒక్కో బ్యాగ్ నుండి 5 కేజీల చొప్పున తొలగించి తీసుకుంటున్నారు అని రైతులు వివరించారు.ఇదేమిటని రైతులు అడిగితే లేనిపోని వంకలు చెబుతూ మాటలను దాటవేస్తూ, రైతులను నిండుగా మోసం చేస్తున్నారు అని డిమాండ్ చేశారు. ఈ మేరకు శ్రీ రాజరాజేశ్వర రైస్ మిల్ శ్రీనివాస్ బైంసా అనునతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని తూకం నుండి వడ్లను తొలగించకుండా రైతులందరికీ న్యాయం చేయాలని కోరారు.ఇందులో ఎంసిపిఐ జిల్లా సెక్రటరీ అల్లేపు పీటర్, రైతులు కరిపే ప్రకాష్, కుమార్, ఇసారపు నవీన్, లక్ష్మీ, రాజు నాయక్, లక్ష్మీ రాజం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాతా రమాబాయి అంబేద్కర్ వర్ధంతి

### - పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న బౌద్ధ ఉపాసకులు

**వాంకిడి, మే 27,సూర్య మేజర్ న్యూస్,**

మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాభాయి అంబేద్కర్ 89వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. రమాభాయి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు జయరాం ఉప్రే మాట్లాడుతూ రమాభాయి అంబేద్కర్ మరణించి నేటికి 89 సంవత్సరాలని తెలిపారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రమాభాయిని వివాహం చేసుకున్న తర్వాత బాబా సాహెబ్ అంబేద్కర్ కు అన్ని



విధాలా సహాయ, సహకారాలు అందించారన్నారు. తన కుటుంబానికి ఎంత భారమైన అంబేద్కర్ కు తెలియకుండా కుటుంబాన్ని నడిపించిన మాతా రమాభాయి అని తెలిపారు. తన కుమారులు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న తన జాతి కోసం అంబేద్కర్ ను ముందుకు నడిపించిన త్యాగమూర్తి రమాబాయి అంబేద్కర్ అన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విజయంలో ఆమె పాత్ర కీలకమైందని తెలిపారు. భారత దేశంలో ప్రజలే తన కుమారులుగా భావించిందన్నారు. రమా భాయి అంబేద్కర్ 27 మే 1935న మరణించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు విజయ్ ఉప్రే, దుర్గం శ్యామ్ రావు, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్, నాయకులు విలాస్, రోషన్, శ్రీనివాస్, పెంటూ దుర్గే, ప్రతాప్, రాజేశ్వర్, రమాబాయి మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం వల్లే మార్కెట్లో చలామణి అవుతున్న,నకిలీ పత్తి విత్తనాలు.

**ఇచ్చోడ ,మే 27 ,సూర్య మేజర్ న్యూస్**

వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం వల్లే మార్కెట్లో నకిలీ పత్తి విత్తనాలు లభ్యం అవుతున్నాయని, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎరువుల, విత్తన దుకాణాలకు .ఎలాంటి లైసెన్స్ లేకుండా కనీస అనుభవం లేకుండా.అధికారులు పలు దుకాణాలకు అక్రమంగా అనుమతులు ఇస్తూ దుకాణ యజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.అధికారుల నిర్లక్ష్యం వల్లే నకిలీ పత్తి విత్తనాలు మార్కెట్లో యదేచ్ఛగా అమ్ముతున్నారని మండి పడ్డారు.ఈ వ్యవహారం అంతా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి,నిర్లక్ష్యం




రైతులకు శాపంగా వ ా రి ం ద ని విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్నామని గొప్పలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం నకిలీ పత్తి విత్తనలను అరికట్టెందుకు రైతులకు జవాబు చెప్పాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేస్తున్నామన్నారు. ఇటీవల దొరికిన నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్న,సామ అశోక్ రెడ్డి రాజేందర్ లపై పీడియాక్టు కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు .ఇకనుండి రైతులు నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్,ఎస్పీ, ప్రతిరోజు దీనిపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి కలెక్టరు కార్యాలయంలో ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేసి ఈ ఘటనలను,పునరావృతంగా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ తరపున కోరారు. లేనిపక్షంలో రైతులతో ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరిచారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బరుకుంట సుభాష్ మాదిగ, మండల అధ్యక్షులు చిట్టి రవి మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రీకాంత్ మాదిగ,టౌన్ అధ్యక్షులు దుబాక చందు మాదిగ,రాజేశ్వర్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు,నాణ్యమైన విత్తనాలు అందించాలి

**ఆదిలాబాద్ మే 27 సూర్య మేజర్ న్యూస్**



ఖరీఫ్ సీజన్లో రైతులకు,నాణ్యమైన పత్తి, సోయాబిన్ విత్తనాలను ప్రభుత్వం సర్టిఫాయిడ్ చేసిన విత్తనాలను అందించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని వివిధ పత్తి విత్తన డీలర్లలు,రైతులతో కలిసి వివారాలు సేకరించి,మాట్లాడారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సరిహద్దులల్లో మహారాష్ట్ర ఉండడం వల్ల నకిలీ విత్తనాలు వచ్చే అవకాశం ఉండడంతో రైతులు ఆ విత్తనాలు తీసుకొని నష్టపోయే పరిస్థితి దాపూరిస్తుందన్నారు. దీనిపైన జిల్లా కలెక్టర్,వ్యవసాయ శాఖ అధికారుల, విజిలెన్స్ టాస్క్ పోర్స్ అధికారులు కలిసి నకిలీ విత్తనాలు అమ్ముకునే వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రైతులు తీసుకునే విత్తనాల రకాలు రాసి 659, మనిమేకర్, ప్లాటినం, చంద్ర గోల్డ్, రాసి 797 సోయాబిన్ లో ఉన్న రకాలు కూడా గ్రీన్ గోల్డ్, ఈగల్ వివిధ రకాలైన విత్తనాలను రైతుకి భరోసా ఉండే విదంగా ,విత్తనాలు తీసుకోవలిసిన అవసరం ఉందని అయన అన్నారు.రైతులు విత్తనం నాటిన నుండి మొలకేత్తేవరకు,జర్మినేషన్ 60 శాతం నుండి,75 శాతం వరకు ఉన్న కూడా ఏపుగా పెరిగి పూత కాయ రానటువంటి పరిస్థితి ఉంది.దీనిపై జిల్లా కలెక్టర్ కలిసి కూడా నకిలీ విత్తనాలు తయారు చేస్తున్నా వారి పైన పీడీ యాక్ట్ ని నమోదు చేయవలసిన అవసరం ఉందన్నారు.విత్తన డీలర్ లైసెన్స్‌ను రద్దు చేయవలిసిన అవసరం ఉంది.కానీ రాష్ట్ర ప్రభుత్వం దూర దృష్టితో అలోచించి రైతులకి సర్టిఫాయిడ్ చేసిన విత్తనాలను అందించినట్లయితే ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. మరొక పక్క మార్కెట్ లో మాయాజాలం,కృత్తిమ కొరత సృష్టిస్తున్నారు. స్థానిక రైతులకి పత్తి విత్తనాలు ఇవ్వకుండా పక్కన ఉన్న మహారాష్ట్ర రైతులకి విత్తనాలను ఇస్తున్నారని అయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విత్తన రాయితీ చట్టాన్ని అములు చేసేవిదంగా కృషి చేయవలిసిన అవసరం ఉంది. ఇందులో పాల్గొన్న రైతులు మరియు రైతు సంఘ నాయకులు డి వెంకటనారాయణ, ఎఐకెఎంఎస్ చిలుక దేవిదాస్,జగన్ సురేష్, తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధా

**కడెం,మే 27,సూర్య మేజర్ న్యూస్**

అంగన్వాడి కేంద్రాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కడెం మండల ఐసీడీఎస్ సూపర్వైజర్ రాధా సూచించారు. కడెం మండలంలోని ఉడుంపూర్, లంబాడీ తండాలలో ఉన్న అంగన్వాడి సెంటర్లను వారు సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందజేయాలని ఆదేశించారు. అనంతరం గర్భిణీలు, బాలింతలకు, చిన్నారులకు బాలామృతం, గుడ్లను పంపిణీ చేశారు.



## సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందాం

### - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్ ,27మే,సూర్య మేజర్ న్యూస్ :**

ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు గొప్పవని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఉట్నూర్ మండలంలోని సాకడ గ్రామంలో 'భావె మహినా' సందర్బంగా సోయం పరివార్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పెర్సపెన్ లకు ఎమ్మెల్యే, ఎంపీ సోయం బాపురావుతో కలసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ.ఆదివాసీలు ప్రకృతిని దైవంగా భావించి ఎంతో నియమ నిష్టలతో పూజలు చేసి తమ సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను యావత్ ప్రపంచానికి చాటి చెప్పడం జరుగుతుందని పేర్కొన్నారు. నేటి యువత సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు.. తరతరాలుగా ఆచరిస్తున్న వస్తున్న సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఆదివాసీపై ఎంతైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సోయం బాపురావు, సోయం కుటుంబ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూలే దంపతుల విగ్రహావిష్కరణ

**వాంకిడి, మే 27,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని తేజిగూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రి బాయి పూలే విగ్రహా ఆవిష్కరణ వేడుకలను మాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పిటీసి అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనగారిన వర్గాల అభివృద్ధి చదువుతోనే సాధ్యపడుతుందని ఆనాడే గుర్తించిన గొప్ప సంఘ సేవకులు పూలే దంపతులు అని కొనియాడారు. సమాజంలో కుల వివక్ష, అసమానత్వం ఏలుతున్న కాలంలోనే మహిళలు, అనగారిన వర్గాల ప్రజలు చదువుకోవాలని పదుల సంఖ్యలో పాఠశాలలను ప్రారంభించారని అన్నారు. ప్రతీ ఒక్కరు పూలే దంపతుల అడుగు జాడల్లో నడిచి వారి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మాలి సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్. మండల అధ్యక్షుడు వడై బాబురావు. నాయకులు గుర్నులె మెంగాజీ, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల అభివృద్ధి పనులను

# వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 మే సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం కమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను వేగవంతం చేసి పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా పూర్తి చేసే విధంగా



చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నతో కలిసి పాఠశాలల అభివృద్ధి పనులపై మండల విద్యాశాఖ అధికారులు, మండల నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సకల సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య బోధన అందించేందుకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలలో మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, విద్యుదీకరణ, మూత్రశాలలు, ఇతర మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి రోజు మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు ప్రతి పాఠశాలను సందర్శించి పనుల పురోగతిపై పర్యవేక్షించాలని, జరిగిన పని స్థాయి తెలిసే విధంగా పనుల వద్ద ఫోటోలు దిగి పోర్టల్ లో నమోదు చేయాలని, వచ్చే 15 రోజులు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులు గ్రామ సమాఖ్య సంఘ సభ్యులకు సమన్వయంతో ఇంకా పనులు ప్రారంభం కానీ పాఠశాలలలో వెంటనే పనులు ప్రారంభించాలని, రూపొందించిన ప్రణాళికా ప్రకారంగా పనులు చేపట్టి 100 శాతం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ప్రతిరోజు నివేదిక అందించాలని, క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, మండల విద్యాధికారులు, నోడల్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకాన్ నంది అవార్డు అందుకున్న కృష్ణ వర్మ

**నిర్మల్ ,మే 27, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన యూట్యూబ్ ఛానల్ డైరెక్టర్ కృష్ణ వర్మ సోమవారం హైదరాబాద్ లో నిర్వహించిన మెగా ఎంటర్ప్రైజెస్ కార్యక్రమంలో ఐకాన్ అండ్ నంది అవార్డు పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం ఆయన తీసినటువంటి టమాటా తగ్గేదేలే షార్ట్ ఫిలింకు అవార్డు వచ్చినట్లు తెలిపారు. ఈ షార్ట్ ఫిలింకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,మే 27, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి టెలికాన్ఫరెన్స్ ద్వారా రాజస్వ మండల అధికారులు, జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజర్, తహశిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుండి ధాన్యం సేకరించేందుకు గాను 286 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని



ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు సామర్థ్యం మేరకు కేటాయించి లారీల ద్వారా తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల కారణంగా ధాన్యం తడిచే అవకాశం ఉన్నందున, తరలింపు ప్రక్రియలో వాహనాలు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. లారీలలో తరలించిన ధాన్యం దిగుమతి సమయంలో హమాలీల కొరత లేకుండా తహశిల్దార్లు చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల్లో లారీలు నిలిచిపోకుండా దిగుమతి వేగంగా పూర్తి చేసి లారీలను తిరిగి కొనుగోలు కేంద్రాలను పంపించాలని, వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లకు కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన వరిధాన్యం రవాణా చేసేందుకు సిద్ధంగా ఉందని, రవాణా, హమాలీల కొరతను అధిగమించి ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ధాన్యం తరలింపులో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తహశిల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత గుత్తేదారులతో చర్చించి త్వరగా పరిష్కరించాలని, తహశిల్దార్లు వారి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను ప్రతి రోజు పర్యవేక్షించాలని, సి.ఎం. ఆర్. ప్రక్రియ త్వరగా పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వివిధ రకాల భూ సమస్యల పరిష్కారం కోసం ధరణి పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రాజస్వ మండల అధికారి, తహశిల్దార్ పరిధిలో పరిష్కారానికి అవకాశం ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని, తమ పరిధిలోని లేని సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని, ధరణిలో దరఖాస్తులు పెండింగ్లో లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి: శోభన్

**నిర్మల్,మే 27, సూర్య మేజర్ న్యూస్**

వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే రైతంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి శోభన్ అన్నారు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల భవన్లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని రకాల వడ్లకు 500 బోనస్ అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాగుదారులందరికీ ప్రభుత్వం ప్రకటించిన 12,500 సబ్సిడీ అందజేయాలని కోరారు.





హనుమాన్ మలాధారణ స్వాములకు వేతనంతో

## కూడిన సెలవు ప్రకటించాలి :వీర హనుమాన్ సేన

**మంచిర్యాల టౌన్, మే 27, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ,ప్రవేట్ రంగంలో పనిచేస్తున్నటువంటి హనుమాన్ మాలధారణ స్వాములకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్నం నుంచి వేతనంతో కూడిన సెలవును ప్రకటించాలని వీర హనుమాన్ సేన ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం లో స్వామి వంశీ మాట్లాడుతూ హనుమాన్ మొదటి జయంతి,రెండో జయంతిలో మాలాధారణ ధరించినటువంటి స్వాములకు ఎండల ప్రభావం దృశ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్నం దీక్ష (భోజనం) తర్వాత ప్రత్యేకంగా ప్రభుత్వ,ప్రవేట్ రంగంలో పనిచేస్తున్నటువంటి హనుమాన్ మాలాధారణ స్వాములకు వేతనంతో కూడిన సెలవును ప్రకటించే విధంగా జీవోను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ప్రతి హనుమాన్ స్వాములు విరమణ దృశ్య కొండగట్టుకు వెళ్లడం జరుగుతుందని,కనుక ప్రత్యేకంగా ప్రభుత్వాలు ఉచితంగా బస్సులను ఏర్పాటు చేయాలని, పాదయాత్ర వెళుతున్న స్వాములకు ప్రతి గ్రామ,మండల,జిల్లాలో నీళ్లు, పాలు,పండ్లు,పంపిణీ అంతేకాకుండా మధ్యాహ్న దీక్షను (భోజనం) ,రాత్రి వారు బస (పడుకోడానికి)



చేయడానికి ప్రత్యేక షెల్టర్ లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు, అంతేకాకుండా మన హిందూ ధర్మాన్ని పరిరక్షించడంలో హనుమాన్ స్వాములు మొదటి ప్రాధాన్యత ఉంటుందని ప్రతి హిందువు హనుమాన్ స్వాములని రక్షించే బాధ్యత ఉంటుందని అన్నారు, మొదటి మరియు రెండో హనుమాన్ జయంతి వేడుకలను ప్రతి ఇంట్లో ఘనంగా జరుపుకోవాలని, ప్రతి హిందువు ఐక్యతతో ఉండి హిందూ సమాజాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారణ స్వాములు నాగవేల్లి వినోద్, తోట మహేష్,తిరుపతి, హనుమాన్ మలధారణ స్వాములు పాల్గొన్నారు.

## ఐకాన్ నంది అవార్డు అందుకున్న కృష్ణ వర్మ




**నిర్మల్ ,మే 27, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన యూట్యూబ్ ఛానల్ డైరెక్టర్ కృష్ణ వర్మ సోమవారం హైదరాబాద్ లో నిర్వహించిన మెగా ఎంటర్ప్రైజెస్ కార్యక్రమంలో ఐకాన్ అండ్ నంది అవార్డు పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం ఆయన తీసినటువంటి టమాటా తగ్గేదేలే షార్ట్ ఫిలింకు అవార్డు వచ్చినట్లు తెలిపారు. ఈ షార్ట్ ఫిలింకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద అపరిశుభ్రత

**నిర్మల్ ,మే 27, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్లోని బంగల్ పేట్ కాలనీలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిసరాల్లో అపరిశుభ్ర వాతావరణం ఉంది. మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో పిచ్చి మొక్కలు పెరిగాయి. దీంతో అక్కడ దోమలు వృద్ధి చెందుతున్నాయని రానున్న వర్షాకాలం కారణంగా నీరు నిలవడంతో పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో ఇబ్బందులు నెలకొనే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.



సూర్య www.suryaa.com

మంగళవారం 28 మే 2024

## రైస్ మిల్లర్స్ వడ్లను వెంటనే అన్ లోడ్ చేసుకోవాలి

### ... రైస్ మిల్లర్స్ రైతులను ఇబ్బంది పెట్టవద్దు

### .... లేకుంటే చట్టపరంగా చర్యలు చేపట్టాలి

### ... ఆర్జీపీస్.. జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి

**లక్షెటిపేట,27మే,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లాలోని రైస్ మిల్లర్లు కొనుగోలు కేంద్రంల్లోని వడ్లను వెంటనే అన్ లోడ్ చేసుకోవాలని, లేకుంటే చట్టప్రకారం వారి పై చర్యలు తప్పవని జిల్లా కాంగ్రెస్ నాయకులు రైస్ మిల్లర్లను హెచ్చరించారు. సోమవారం ఎస్ పీ ఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే గా ప్రేమ్ సాగర్ రావు గెలిచినా కొన్ని రోజుల్లోనే రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం కొనుగోలు కేంద్రాల్లో తూకంలో జరుగుచున్న మోసంపై దృష్టి సారించామన్నారు. తరుగు పేరిట గత తెరాస ప్రభుత్వం క్వింటల్ కు 5 నుండి 10 కేజీలు కటింగ్ ను లేకుండా కేవలం గోనె సంచి బరువు మాత్రమే కటింగ్ ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. వరి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం మొత్తం కొనుగోలు చేసి రైతులకు సకాలంలో డబ్బులు వారి అకౌంట్లో



పడేలా ప్రేమ్ సాగర్ రావు పూర్తి బాధ్యత చేపట్టారన్నారు. ఇది చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నల్మాస్ కాంతయ్య అడ్డు పడుతున్నారన్నారు. వేసంగి ధాన్యంను రైస్ మిలర్స్ దించు కోకుండ వారిపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. కానీ ధాన్యం అన్ లోడ్ చెయ్యని రైస్ మిలర్స్ పై రాష్ట్ర ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు చేపడతారని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, నలుమాస్ కాంతయ్యలు ప్రతి కొనుగోలు కేంద్రానికి వెళ్లి రైతులను అడిగి తెలుసుకోవాన్నారు. అదేవిధంగా ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీరు లేకున్నా అసెంబ్లీలో సంబందించిన మంత్రితో మాట్లాడి యాసంగి పంటకు పూర్తి స్థాయిలో చివరి ఆయకట్టు వరకు నీరు అందించామని, రైతులకు న్యాయం చేసిన ఘనత ప్రేమ్ సాగర్ రావుదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో .ఆర్జీపీస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ . పట్టణ అధ్యక్షుడు ఎండి అరిఫ్, మండల అధ్యక్షుడు పింగళి రమేష్, దండేపల్లి మండల అధ్యక్షుడు అక్కల వేంకటేశ్వర్లు, ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, తోట మోహన్, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమేల రాజు, మున్సిపల్ కోఆప్షన్ సయ్యద్ షహీద్ అలీ, శ్రీధర్, అయిల్లా విజయ్, నవాబ్ ఖాన్, అంకతి శ్రీనివాస్, చిన్న రమేష్, హాజీ, రాజేష్, రాజు, రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**నిర్మల్ ,మే 27, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు 3 నెలల వేతనాన్ని విడుదల చేయాలని ఏఐటీయూసీ నాయకుడు రమేష్ కోరారు. ఈ మేరకు నిర్మల్ విద్యాశాఖ అధికారికి సోమవారం వినతి పత్రం అందజేశారు. పెండింగ్ బిల్లులను తక్షణమే అందజేయకుంటే పాఠశాలల్లో వంటలు మానేసి నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు.




## జూన్ 4న నిర్వహించే కౌంటింగ్ కు భారీ బందోబస్తు

### - జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిది 27 మే సూర్య మేజర్ న్యూస్**

దేశంలో ఇప్పటి వరకు జరిగిన అరువిడతల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు తోడ్పడిన అధికారులకు అభినందనలు అని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు. జూన్ 4న నిర్వహించే కౌంటింగ్ ఏర్పాట్లపై అన్ని రాష్ట్రాల ఎన్నికల అధికారులు, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో న్యూఢిల్లీ నుండి భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఇతర సంయుక్త కమిషనర్లతో కలిసి వీడియోకాన్ఫిరెన్స్ నిర్వహించారు. దేశంలో ఇప్పటివరకు 6 విడతల ఎన్నికలు పూర్తయ్యాయని చివరి విడత ఎన్నికలు జూన్ 1న జరుగనున్నాయని చెప్పారు. పోలింగ్ పూర్తయిన తరువాత కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలకు ఈవీఎంలను తరలించి భద్రపరచడం జరిగిందని అన్నారు. జూన్ 4న నిర్వహించే కౌంటింగ్ ఏర్పాట్లపై పలు సూచనలు చేసారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సమన్వయంతో పనిచేసిన





అధికారులకు అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫిరెన్స్ హాలులో జరిగిన వీడియో కాన్ఫిరెన్స్లో అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణులతో కలిసి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోగల 001 సిర్పూరు, 005 ఆసిఫాబాద్ నియోజక వర్గాల కౌంటింగ్ ఆదిలాబాద్లో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇందుకుగాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. కౌంటింగు హాలులో ఓట్లు లెక్కింపు కోసం టేబుళ్ల ఏర్పాటు, పోస్టల్ బ్యాలట్ కౌంటింగ్ కొరకు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రౌండ్ల వారీగా సమాచారాన్ని డిస్ప్లే బోర్డుపై ప్రకటించడం జరుగుతుందని చెప్పారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కౌంటింగ్ సిబ్బందికి రెండు విడతల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## మాత రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు

**లక్షెటిపేట,27మే,సూర్య మేజర్ న్యూస్**

అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి ఆశయాలు సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఇటిక్యాల స్టేజీ వద్ద పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మాత రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. తన బిడ్డలను దేశంకోసం త్యాగం చేసిన మహా త్యాగశీలి అని అన్నారు. దేశంలో ఉన్న బిడ్డలను తన బిడ్డల్లో చూసుకున్నారని, దానివల్లనే నేడు దేశ ప్రజలందరికి రాజ్యాంగం ద్వారానే అందరికి హక్కులు సమాకురాయన్నారు. అనంతరం అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో మండల కమిటీ ఆధ్వర్యంలో ఆమెకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శనిగారపు లింగన్న, దమ్ము నారాయణ, మాలెం చిన్నన్న, చాతరాజు రాజన్న, తొగరు కాంతయ్య, అసాది పురుషోత్తం, దొంత నర్సయ్య, ముల్కల రాందాస్, బైరం లింగన్న, బైరం రవి, అల్లంపల్లి రమేష్, నంది తిరుపతి, గోల్కొండ సత్తయ్య, ఎనగందుల లక్ష్మణ్, చాతరాజు రాజేష్, లింగంపల్లి సుధాకర్, దుర్గాంజనేయులు, అడ్లూరి దేవేందర్, కల్లేపల్లి విక్రమ్, చీకటి మల్లికార్జున్, తోగరు ప్రసాద్, కండె మొగిలి, చెన్న కిరణ్, అలుగునూరి నరేష్, తోగరు వంశీ, రాయలింగు, కండె, వంశీ, తోగరు సిద్దు, చింటూ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు అత్యంత కీలకము,ఎలాంటి పొరపాట్లు జరుగకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ ప్రతినిధి, మే 27, సూర్య మేజర్ న్యూస్**

వచ్చే నెల నాలుగో తేదీన జరిగే లోక సభ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ సోమవారం అన్ని రాష్ట్రాల ఎన్నికల అధికారులతో దిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు అత్యంత కీలకమని, ఎలాంటి పొరపాట్లు జరుగకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాలోని 3అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపును ఆదిలాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కేంద్రంలో సిసి కెమెరాలు అమర్చడంతో పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు సిబ్బందికి శిక్షణలు నిర్వహించడం జరిగిందని, ప్రతి రౌండ్ కు డేటా ఎంట్రీ నమోదు చేసి సమాచారం అందిస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నమ్మించి మోసం చేసిన ఓ మహిళా డాక్టర్

**-అన్ని ఆధారాలు ఉన్నా న్యాయం చేయని అధికారులు**
**-బాధితుడు గిద్ద మారి శ్రీనివాస్**

**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా బ్యూరో/ కాగజ్‌నగర్ , 27 మే, సూర్య మేజర్ న్యూస్ :**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఓ మహిళ డాక్టర్ నమ్మించి మోసం చేసింది అంటూ గిద్ద మారి శ్రీనివాస్ అనే వ్యక్తి సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం సంజనా లైఫ్ లైన్ హాస్పిటల్ యాజమాన్యం నడుపుతున్నటువంటి సంజన లైఫ్ లైన్ హాస్పిటల్ ఐదు సంవత్సరముల బిల్డింగ్ అద్దె తీసుకున్నాను అది కాల పరిమితి అయిపోతున్నందున కాగజ్ నగర్ ఓల్డ్ చెక్ పోస్ట్ ఎదురుగా ఉన్నటువంటి మర్త నరసయ్య నిర్మాణంలో ఉన్నటువంటి బిల్డింగ్ ని ఐదు సంవత్సరాలు అద్దెకు తీసుకోవడం జరిగింది. పాండిచ్చేరిలో ఉద్యోగరీత్యా ఉండడం వల్ల తన అకౌంట్ నుండి మర్త నరసయ్యకు 500000 చెల్లించి నా భార్య పేరు మీద ఒప్పందం రాయించుకోవడం జరిగింది. ఆ సమయంలో మేము అందుబాటులో లేకపోవడం వల్ల ఆ ఒప్పంద పత్రాన్ని తన దగ్గర పనిచేసేటువంటి రాహుల్ దగ్గర పెట్టుకోమని చెప్పాడు. జనవరి 18 వ తారీఖు హాస్పటల్‌లో పని చేసే మణుగూరుకు చెందిన డాక్టర్ కొలుకూరి నవ్యశ్రీ. డ్యూటీ డాక్టర్‌గా రిజైన్ వీధుల్లో చేరారు. ఏప్రిల్ సంజన లైఫ్ లైన్ హాస్పిటల్ ఎక్విప్మెంట్‌ని ఫర్నిచర్‌ని ఆ ఇద్దరు కలిసి కొత్త బిల్డింగ్‌లోకి షిఫ్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కొలుగూరి నవ్యశ్రీ ఎలాగో కొత్త బిల్డింగ్‌లోకి వెళ్తున్నాం కదా మనం కొత్తగా స్టార్ట్ చేద్దామని చెప్పి తన సర్టిఫికెట్లను రిజిస్ట్రేషన్లకు వాడుకోమని చెప్పడం వల్ల నమ్మి సంజన లైఫ్ లైన్ హాస్పిటల్‌ని శ్రీ సైన్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌గా పేరు ను మార్చి నేను నాన్ మెడికో కావడం వల్ల తన పేరు మీద హాస్పటల్ రిజిస్ట్రేషన్ డబ్బులు నేను పంపించి చేయించడం జరిగింది. మిగతా పొల్యూషన్, బయో వేస్టేజ్, గ్రామపంచాయతీ ఫైర్ సేఫ్టీ. మిగతా అన్ని పర్మిషన్లు కూడా తనే డబ్బులు పంపించడం జరిగింది అన్నారు. పర్మిషన్లు వచ్చిన తర్వాత తనకు తెలియకుండా ఐదు నెలల తర్వాత అనగా మే 1-2023. డాక్టర్ నవ్య శ్రీ నేను లేనటువంటి సమయంలో బిల్డింగ్ యజమాని మర్త నరసయ్య దగ్గరికి వెళ్లి మాయమాటలు చెప్పి రెండవ డాక్యుమెంటు ఆమె పేరు మీద రాయించుకొని తనకు తెలియకుండా శ్రీ సైన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ని నా దగ్గర అటెండర్‌గా పనిచేసిన రాహుల్ డాక్టర్ నవ్య శ్రీ నరసయ్య కలిసి ఇనాగరేషన్ చేయడం జరిగింది. ఈ విషయం గురించి తెలుసుకొని నేను వచ్చి అడిగి వాళ్ళపై క్రిమినల్ కేసు వేయడం జరిగింది. ఈ విషయంపై కలెక్టర్ డిస్ట్రిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కొమరం భీంకు కూడా కంప్లైంట్ చేయడం జరిగింది అన్నారు. ఆ కంప్లైంట్‌లో భాగంగా 25 - 05 - 24 ఎంక్వయిరీ కోసం 24 - 05 - 24. శ్రీ సైన్ హాస్పిటల్ ముందు నుండి రాత్రి 10:45 పీఎం కారులో కాగజ్‌నగర్ వెళ్తుండగా పెద్ద డీసీఎం వ్యాన్‌లో హాస్పిటల్‌కు సంబంధించినటువంటి ఫర్నిచర్ ,ఎక్విప్మెంట్స్ లోడ్ చేసి ఉండడం చూసి అనుమానం వచ్చి కారు దిగి వీడియో తీస్తూ ఉండగా డాక్టర్ నవ్య శ్రీ రాహుల్ ఇద్దరు కలిసి నన్ను దుర్భాషలాడుతూ చితకబాది గొంతు మెడ పిసుకుతూ తలపై బలంగా కొడుతూ చంపే ప్రయత్నం చేశారు. వెంటనే వాళ్ల నుండి నేను తప్పించుకొని పారిపోయి పోలీసులకు కంప్లైంట్ ఇవ్వడం దీనికి సంబంధించినటువంటి వీడియో పుట్టేజీ శ్రీ సైన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సీసీ కెమెరాలు రికార్డు అయినాయి. పోలీసులు స్పందించి తనకు న్యాయం చేయగలరని బాధితుడు కోరాడు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

**ముధోల్,27మే,సూర్య మేజర్ న్యూస్**





మండలంలోని తరోడ - భైంసా రహదారి పై సోమవారం కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయా లయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కుబీర్ మండలంలోని గుడిసెరా గ్రామానికి చెందిన తిరుపతి, బాలాజీలు ముధోల్ మండలంలోని కూలీ పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ద్విచక్ర వాహనంపై ఇం టికి వెళ్తున్న క్రమంలో తరోడ వద్ద ఎదు రుగా వస్తున్న కారును ఢీకొని తీవ్ర గా యాలయ్యాయి. దీంతో స్థానికులు చర వాణి ద్వారా 108 అంబులెన్స్‌కు సమాచారం అందజేసి భైంసా ఆసుపత్రికి తరలించారు.

## ఇంటికి తాళం వేసిన 15 నిమిషాలకే చోరీ

**నస్పూర్ ,27 మే,సూర్య మేజర్ న్యూస్ :**

నస్పూర్ పట్టణ పరిధిలోని కార్మిక క్షేత్రంలో సోమవారం తాళం వేసిన 30 నిమిషాలకే జరిగిన దొంగతనం కలకలం రేపింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం సింగరేణిలో ఎస్ఆర్పి వన్ గనిలో జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తున్న గుమ్మడి సత్తయ్య న్యూ నాగార్జున కాలనీలో ఎస్టి 3016 క్వార్టర్‌లో నివాసం ఉంటున్నారు. సత్తయ్య సెకండ్ డ్యూటీకి వెళ్ళాడు. సత్తయ్య భార్య సాయంత్రం ఇంటికి తాళం వేసి వాకింగ్కు వెళ్ళింది 30 నిమిషాల వ్యవధిలో తిరిగి వచ్చి చూడగా క్వార్టర్ వెనకాల ఉన్న డోర్ తెరిచి ఉండడంతో దొంగతనం జరిగినట్లు గమనించి పోలీసులకు సమాచారం అందించారు ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక సిఐ ఆకుల అశోక్ ఎస్సై రవికుమార్‌లు దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డాగ్స్ స్క్వాడ్స్ తో గాలింపు చర్యలు చేపట్టారు.

## ఘనంగా మాత రమాబాయి అంబేద్కర్ వర్ధంతి

**ముధోల్,27మే,సూర్య మేజర్ న్యూస్**

డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 88వ వర్ధంతిని సోమవారం మండల కేంద్ర మైన ముధోల్ లోని నాగార్జున నగర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జరు పుకున్నారు. ముందుగా రమాబాయి చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పిం చి, ఆమె చేసిన సేవలను కొనియాడా రు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంత పెద్ద పెద్ద చదువులు చదవడానికి ముఖ్య కారణం మాతా రమాబాయి అంబేద్కర్ అని అన్నా రు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కులు, రిజర్వేషన్లు, మనం అనుభవిస్తున్న ప్రతి ఒక్కటి దాని వెనుక మాతా ర మాబాయి అంబేద్కర్ త్యాగం ఉందని తెలిపారు. ఆమె చేసిన త్యాగాలు చిర స్మరణీయమని,ఆమె అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో నాగర్జున నగర్ యూత్ సభ్యులు భరత్ భాయ్,రుక్మాబాయి, సుజాత, గీతాబాయి, మన్యశ్రీ, తమస్వి, అమూల్య, వందేమాతరం, రాహుల్,కీర్తి తదితరులున్నారు.



## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

**రామకృష్ణాపూర్, మే 26, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ ఆర్కె-4 గడ్డ మీద నివాసం ఉండే గుజ్జ సుధాకర్ అనే వ్యక్తి పక్షవాతం వచ్చి తీవ్ర అనారోగ్యం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడని విషయం తెలుసుకొని రామకృష్ణాపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వీరి కుల బాంధవులు స్పందించి వారికి తోచిన విధంగా సహాయం చేయగా మొత్తం 28626/- రూపాయలు ఆయన భార్యకు ఇవ్వడం జరిగింది. వీరి ఆర్థిక సహాయానికి అతని కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జెనరల్ సెక్రటరీ ఆడేపు తిరుపతి, ఉపాధ్యక్షులు ఆడేపు కృష్ణ కుమార్ మాట్లాడుతూ.. మా కుల బాంధవుడు గుజ్జ సుధాకర్ పరిస్థితి చూసి మా మనసు కలత చెందింది అని, అదే విధంగా మా కులబంధవులలో ఎవ్వరైనా ఇలా తీవ్ర అనారోగ్యంతో ఉన్న సమాచారం మాకు తెలిపితే వారికి కూడా ఇదే విధంగా సహాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కనుకుంట్ల సమ్మన్న, అక్కిపెల్లి సమ్మన్న, స్టీరింగ్ కమిటీ సభ్యులు మల్లేష్,లచ్చన్న,లింగయ్య,ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొండ కుమార్,జాయింట్ సెక్రెటరీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు వహించాలి

**మందమర్రి టౌన్, మే 27, సూర్య మేజర్ న్యూస్.**

విత్తనాలు తక్కువ ధరకు వస్తున్నాయని రైతులు మోసపోవద్దని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తగు జాగ్రత్తలు వహించాలని మండల వ్యవసాయ అధికారి రాజేశం సూచించారు. సోమవారం మండలంలోని శంకర్ పల్లి, చిర్రకుంట గ్రామపంచాయతీ పరిధిలోని రైతులకు విత్తనాల కొనుగోలు సమయాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లూజుగా ఉన్న విత్తన సంచులు కొనుగోలు చేయరాదని సూచించారు. అధీకృత లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ ల నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. తప్పనిసరిగా విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదు పొంది, ఆ రసీదును, విత్తన సంచులను పంట కోత పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, శంకర్ పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్, కారోబార్ హర్ష, రైతులు ఓద్నాల కొమురయ్య, రాంచందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి
## - మూగజీవుల సేవా సంఘం

**రామకృష్ణాపూర్, మే 27, సూర్య మేజర్ న్యూస్:**

రామకృష్ణాపూర్ మూగజీవుల సేవా ఆధ్వర్యంలో మూగజీవుల సేవా సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కటకం నాగరాజు మాట్లాడుతూ.. మూగజీవి అయినటువంటి గోవు అనగా గోమాతను బంజర దొడ్డి నుండి విముక్తి చేసి బంజరు దొడ్డికి దగ్గరలో ఉన్న గోశాలకు తరలించడం జరిగింది వివరాల్లోకి వెళ్తే పదండి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వార్త ఏమనగా బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలో గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బంజర దొడ్డిలో దినవర్లో భాగంగా మేత మెయ్యడానికి ఒక చేనులో తిన్న పాపానికి గోమాతను గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం బంజర్ దొడ్డిలో వేసి బందిఖానా చేసినారు ఈ వార్త ఆ నోట ఈ నోట రావడం మూగజీవుల సేవా సంఘం గమనించి బంజరు దొడ్డి నుండి విముక్తి చేయడం జరిగింది. ఈ కలియుగంలో అత్యధికంగా భారతీయులు ముక్కోటి దేవతలు గోవులలో ఉంటాయని పూజిస్తున్న గోమాతకు ఇంతటి దుస్థితి రావడం చాలా బాధాకరం ప్రజలతో పూజలందుకుంటున్న గోవుకే ఇంతటి దుస్థితి వచ్చిందంటే పూజలు పునస్కారాలు లేని మానవుల జన్మ ముందు ముందు ఇంకా ఎంతటి ఘోరంగా దయనీయంగా మారబోతుందో అనేది విశ్వసించాల్సిన విషయం ఎండాకాలంలో చెట్లు లేక ఎండ తీవ్రత 50 డిగ్రీలు దాటిన సంగతి అందరికీ విధితమే మానవులము ఇంట్లో పడుకోవడానికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది మనతో పూజలు అందుకుంటున్న గోవుకు బయట ఎలాంటి నిలువ నీడ లేకుండా కడుపునిండా తిండి లేకుండా అన్యాక్రాంతం అవుతున్నాయి అందరికీ తెలుసు అలాంటి గోవును జాతీయ ప్రాణిగా కచ్చితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలని మూగజీవుల సేవా సంఘం తరఫున విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో భాగంగా మూగజీవుల సేవా సంఘం అధ్యక్షులు కటకం నాగరాజు, ఉపాధ్యక్షులు సంగం శ్రీధర్, క్యాషియర్ రమణ రావు, విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు వేముల హరిప్రసాద్, విశ్వహిందు పరిషత్ మంచిర్యాల జిల్లా గో సంరక్ష విభాగ్ రాజసమయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.